ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
03-09-2025,బుధవారం

# నాన్నపై ఒత్తిడి తెచ్చి నన్ను సస్పెండ్ చేయించారు



.మాజీ ఎంపీ సంతోష్ రావు ధనదాహం ఉన్న వ్యక్తి అని ఆమె ఆరోపించారు.

.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మోసం

.ఎమ్మెల్సీ పదవికి రాజీనామా.. రామన్న వారితో జాగ్రత్త.. కవిత సంచలన వ్యాఖ్యలు

.హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లొంగిపోయారని ఆరోపించారు

**హైదరాబాద్,సెప్టెంబర్03:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సస్పెన్షన్‌పై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయించడం వెనుక కేసీఆర్‌పై ఒత్తిడి తెచ్చారని ఆమె ఆరోపించారు.నా నాన్నపై ఒత్తిడి తెచ్చి ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ ఆయన నిర్ణయాన్ని నేను శిరసావహిస్తాను" అని కవిత అన్నారు.వివరణ అడగని పార్టీ,లీకైన లేఖ వివాదం తన లేఖ లీకైందని చెప్పి వంద రోజులు గడిచినా, ఆ విషయంపై పార్టీ ఎప్పుడూ వివరణ అడగలేదని కవిత పేర్కొన్నారు. ఏ ఒక్కసారి కూడా అధికారికంగా సమాధానం ఇవ్వమని అడగలేదని, అయినప్పటికీ సస్పెన్షన్ చర్యలు తీసుకోవడం అన్యాయమని ఆమె అభిప్రాయపడ్డారు.రవీందర్ రావు పాత్రపై కవిత అసంతృప్తి గతంలో పార్టీపై విమర్శలు చేసిన రవీందర్ రావే ఇప్పుడు సస్పెన్షన్ లేఖపై సంతకం చేయడం విస్మయకరమని కవిత అన్నారు. అంతర్గతంగా పార్టీ వ్యవహారాలు ఎలా నడుస్తున్నాయో ఈ సంఘటనతో స్పష్టమైందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశ్యాలు ప్రజల ముందుకు రావాలని కవిత డిమాండ్ చేశారు."నాన్న మీ చుట్టూ ఏదో జరుగుతుంది.. నేను కూడా మీలాగే ముఖం మీద మాట్లాడుతా బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ కు గురైన కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె తన ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు.హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ మేరకు తన నిర్ణయాన్ని వెలువరించారు.తన రాజీనామా లేఖలను మీడియా ముఖంగా చూపించారు.మళ్లీ హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత ఈ సందర్భంగా కవిత మాజీ మంత్రి హరీశ్ రావు పై ఆమె నిప్పులు చెరిగారు. హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లొంగిపోయారని ఆరోపించారు. రేవంత్,హరీశ్ ఇద్దరూ ఒకే విమానంలో ఢిల్లీకి వెళ్లారని.. ఆ ప్రయాణంలో రేవంత్ కాళ్లను హరీశ్ పట్టుకున్నారని చెప్పారు. ఆ ప్రయాణం తర్వాత హరీశ్ పూర్తిగా మారిపోయారని రేవంతు లొంగిపోయారని, ఆ తర్వాతే కుట్రలకు తెరలేసిందని కవిత ఆరోపించారు.కేసీఆర్, కేటీఆర్లను >>2

# మీ కుటుంబ గొడవల్లోకి నన్ను లాగొద్దు.. సీఎం రేవంత్



**హైదరాబాద్,సెప్టెంబర్03:** తెలంగాణ రాజకీయాల్లో వాతావరణం మళ్లీ వేడెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఆ పార్టీ భవిష్యత్తు గురించి గట్టి అంచనాలు వేశారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ, బీఆర్ఎస్ నేతల అంతర్గత పోరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,బీఆర్ఎస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతున్నదని స్పష్టం చేశారు. ఆ పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు కేవలం అవినీతి సొమ్ము పంపకాల వల్లే. డబ్బు కోసం, కుర్చీ కోసం ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకునే స్థాయికి చేరుకుంటున్నారు" అని వ్యాఖ్యానించారు. ఆయన మాటల్లోని ఈ ఆగ్రహం సభలో హాజరైన ప్రజల్లో చర్చనీయాంశమైంది.తనపై ఎమ్మెల్సీ కవిత చేసిన విమర్శలకు తనపై ఎమ్మెల్సీ కవిత చేసిన విమర్శలకు బదులిస్తూ రేవంత్ రెడ్డి, "హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక నేను ఉన్నానని మీరు ఆరోపిస్తున్నారు. ప్రజలు తిరస్కరించిన వారి వెనుక నేను ఎందుకు ఉంటాను? నాకు అంత సమయం లేదు. మీ కుటుంబ గొడవల్లోకి మమ్మల్ని లాగకండి" అని అన్నారు. తాను ఎప్పుడూ ముందు నుంచే పనిచేస్తానని,కానీ ఎప్పటికీ ఎవరి వెనుకనూ ఉండనని స్పష్టంచేశారు.ఇంకా ఘాటు వ్యాఖ్యలు >>2

## నేడు నారా లోకేశ్ తో వంగవీటి రాధా భేటీ



**విజయవాడ,సెప్టెంబర్03:**ఆంధ్రప్రదేశ్‌రాజకీయాల్లో మరోకీలక మలుపు తిరగబోతోంది.రాష్ట్రంలో మంత్రి నారాలోకేశ్,ప్రముఖ నాయకుడు వంగ వీటి రాధాకృష్ణ (రాధా) ఈరోజు ఒకే వేదికపై కలవబోతుండటంతో రాజకీయ వర్గాల్లో భారీ చర్చ నడుస్తోంది.దాదాపు 11 నెలల విరామం తర్వాత ఈఇద్దరు నేతలు భేటీ కావడం గమనార్హం.ఈ సమావేశం వెనుక దాగి ఉన్న అజెండా ఏమిటి?అనేఅంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.నారా లోకేశ్ కార్యాలయం నుంచి వచ్చిన ఆహ్వానం మేరకు వంగవీటి రాధా ఈసమావేశానికి హాజరవుతున్నారు.కూటమి అభ్యర్థులవిజయం కోసంఇందుకోసం ఆయన హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రత్యేకంగా బయల్దేరారు.ఈపరిణామం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.గత సార్వత్రిక ఎన్నికల్లో వంగవీటి రాధా తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బీజేపీ కూటమి అభ్యర్థుల విజయం కోసం బలంగా ప్రచారం చేసిన సంగతితెలిసిందే.తనకు టికెట్ రాకపోయినా,రాష్ట్రంలోని పలు నియోజక వర్గాల్లో పర్యటిస్తూ కూటమి అభ్యర్థులకు బలమైన మద్దతు ఇచ్చారు.దీనివల్ల ఆయన కూటమిపట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా చాటుకున్నారు.నారాలోకేశ్ నుంచి స్పష్టమైనహామీ అయితే,ఎన్నికలుముగిసి,ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా వంగవీటిరాధాకు ఎలాంటి పదవిలభించక పోవడంపై ఆయన అనుచరుల్లో కొంత అసంతృప్తి నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది.>>2

# గాజా పై ఇజ్రాయెల్ దాడులు 47 మంది మృతి




**ఇజ్రాయెల్,సెప్టెంబర్03:**గాజాపై ఇజ్రాయెల్ ఎడతెరపీ లేకుండా దాడులకు పాల్పడుతున్నది.ఇప్పటికే గాజా సిటీ మొత్తం పాడైపోయింది. అక్కడి ప్రజలు ఆహారం,మందుల కొరతతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.ఇలాంటి పరిస్థితిలో ఇజ్రాయెల్ మళ్లీ గాజాపై దాడులకు పాల్పడింది. తాజాగా జరిపిన దాడుల్లో సుమారుగా 47మంది పాలస్తీయన్లు మరణించారు.ఈ దాడులు ఇంకా పెరుగుతాయని గాజా నగరంలో ఉన్న ప్రజలు ఈ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది.గాజా వాసులకు మువాసీ శరణార్థి శిబిరంలో అన్ని ఏర్పాట్లు చేశామని అందరూ అక్కడికి వెళ్లాలని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి అవచే అడ్రాయీ తెలిపారు.పెద్ద ఎత్తున ప్రజలు నిరసనలు గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం చేస్తుండడంతో సైన్యంలో చేరేందుకు ఆదేశ యువత ఆసక్తి చూపడం లేదు.ఇజ్రాయెల్ లో ఉన్న ప్రతి యువకుడు పదేళ్లపాటు సైన్యంలో రిజర్విస్టుగా పనిచేయాలనే నిబంధన ఉంది.అయితే గాజా యుద్ధం రాజకీయ లక్ష్యాలను సాధించడానికిజరుగుతోందని,హమాస్ను నావనం చేయడానికి కాదని కొందరు భావిస్తున్నారు.ఈ క్రమంలో వారు టెల్ అవీవ్ లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు.ఇది ఇజ్రాయెల్ ప్రభుత్వానికి కొత్త సవాలుగా మారింది.గాజా పై ఇజ్రాయెల్ దాడులు.47 మంది మృతితిండి,వైద్యం లేక అల్లాడుతున్న ప్రజలుగాజా,ఇజ్రాయెల్ నేనా అనేలా భీకర దాడుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేకులు తమ ఇళ్లను కోల్పోయారు.కుటుంబ సభ్యులను పోగొట్టుకున్నారు. తిండి, వైద్య సదుపాయాలు లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ప్రపంచ దేశాలు కాల్పుల విరమణ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నా ఈ దాడులు మాత్రం ఆగడం లేదు.యుద్ధం ముగిసే సూచనలు కనిపించడం లేదు.పాలస్తీనా ప్రజల కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.పిల్లలు ఆకలితో అలమటిస్తున్నారు.

# భద్రాద్రిలో గిరిజనులకు శుభవార్త - బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం





**హైదరాబాద్,సెప్టెంబర్02:**ఏళ్ల తరబడి గుడిసెల్లో నివసించిన గిరిజన కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండబోతున్నాయి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని మారుమూల గ్రామం బెండాలపాడు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంకి వేదిక కానుంది.ఈ పథకంలో నిర్మించిన ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనుంది.సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన వివరాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం2:20 గంటలకు హెలికాప్టర్‌లో బెండాలపాడుకు చేరుకుంటారు.గ్రామంలోని లబ్ధిదారులు బచ్చల నర్సమ్మ,బచ్చల రమణ ఇళ్లలో జరిగే గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు.అనంతరం ఇతర లబ్ధిదారులతో మాట్లాడి,గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పైలాన్ను ఆవిష్కరిస్తారు.ఈ కార్యక్రమం అనంతరం, దామరచర్లలో నిర్వహించే బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు.దిలీబెండాలపాడు–పైలటప్రాజెక్ట్‌గా ఎంపిక>>2



## కెన్యా విదేశాంగ మంత్రిని కలిసిన రాజమౌళి

**టాలీవుడ్,సెప్టెంబర్03:**ప్రపంచ సినీ పరిశ్రమ దృష్టిని ఆకర్షించిన టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 29.ఈ సినిమా ఎప్పటి నుంచో అభిమానుల్లో భారీ అంచనాలు రేపుతోంది. రాజమౌళి తన ప్రత్యేకమైన విజువల్స్,కథనశైలి, అంతర్జాతీయ ప్రమాణాలతో సినిమాలు తెరకెక్కిస్తారని తెలిసిన విషయమే.>>2

## తెలంగాణ న్యాయవాద దంపతుల హత్య కేసు: సీబీఐ అధికారికంగా దర్యాప్తు ప్రారంభం



**హైదరాబాద్,సెప్టెంబర్03:**నాలుగేళ్ల క్రితం సంచలనం సృష్టించిన వామనరావు–నాగమణి న్యాయవాద దంపతుల హత్య కేసులో కీలక మలుపు తిరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) స్వీకరించింది.ఇప్పటికే ముగ్గురిని నిందితులుగా చేర్చుతూ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఎఫ్ఐఆర్‌లో ముగ్గురు నిందితులు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో వెల్ది వసంతరావు,కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లు ఉన్నాయి. దర్యాప్తు అధికారిగా విపిన్ గహలోత్ నియమితులయ్యారు. సీబీఐ ఈ కేసులో అన్ని కోణాలను లోతుగా పరిశీలించనుంది.2021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లా కల్వచర్ల సమీపంలో వామనరావు, నాగమణి దంపతులను దుండగులు నడిరోడ్డుపై దారుణంగా హతమార్చారు.ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకుదారితీసింది.>>2

# ప్రయాణికుడి కోసం వెనక్కెళ్లిన రైలు..ఎక్కడంటే !!



**ప్రకాశంజిల్లా,సెప్టెంబర్03:**ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో ఒక అరుదైన మరియు విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరుకు చెందిన హరిబాబు (35) అనే ప్రయాణికుడు రాత్రి సమయంలో రైలులో ప్రయాణిస్తుండగా, రైలు కుదుపుల కారణంగా కిందపడిపోయాడు. వెంటనే అతని సహప్రయాణికులు అప్రమత్తమై చైన్ లాగి రైలును ఆపారు.ఇది అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే జరిగే అరుదైన సంఘటన.రైల్వే అధికారుల సత్వర స్పందన ప్రయాణికుడు కిందపడిపోయినట్లు తెలుసుకున్న లోకో పైలట్లు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. వారి అనుమతితో,లోకో పైలట్లు మానవత్వంతో రైలును 1.5 కిలోమీటర్ల దూరం వెనక్కి తీసుకెళ్లారు.ఇది చాలా అరుదుగా జరిగే చర్య. తిరిగి వెనక్కి వచ్చిన తర్వాత,హరిబాబును రైలు బోగీలోకి ఎక్కించారు.అనంతరం అతడిని మార్కాపురం రైల్వే స్టేషన్‌లో దింపి,వెంటనే ఆస్పత్రికి తరలించారు.ప్రయాణికుడి మృతి:ఒక విషాదాంతం అత్యవసర చికిత్సకోసం హరిబాబును ఆస్పత్రికి తరలించినప్పటికీ, అతని పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మరణించాడు.ప్రయాణికుడి ప్రాణాలను కాపాడడానికి రైల్వే సిబ్బంది చేసినకృషి అభినందనీయం.కానీ దురదృష్టవశాత్తు,ఆప్రయత్నం ఫలించలేదు. ఈసంఘటన రైలు ప్రయాణంలో భద్రతకు సంబంధించిన కొన్నిముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది.రైల్వే అధికారులు మరియు ప్రయాణికులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన గుర్తు చేస్తుంది.

# జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రప్రదేశ్ నూతన రికార్డ్



**విజయవాడ,సెప్టెంబర్03:**ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వసూళ్లలో కొత్త రికార్డు సృష్టించింది.గతేడాది ఆగస్టుతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 21 శాతం వృద్ధి సాధించింది. దేశ సగటు వృద్ధి (10) కంటే రెట్టింపు స్థాయిలో ఇది నమోదవడం విశేషం. 2024 ఆగస్టులో రాష్ట్రానికి రూ.3,298 కోట్లు రాగా, 2025 ఆగస్టులో రూ.3,989 కోట్ల రాబడి లభించింది. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇదే అత్యధిక రాబడి సాధించిన నెలగా నిలిచింది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే (సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ కేంద్ర పాలిత ప్రాంతాలు మినహా) ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. 2023 ఆగస్టుతో పోల్చితే ఈసారి నికర జీఎస్టీ వసూళ్లలో 14.38 వృద్ధి, స్థూల జీఎస్టీ వసూళ్లలో 14.67 వృద్ధి నమోదైంది. ఇదే సమయంలో రాష్ట్ర ఎసీఎస్టీ వసూళ్లు కూడా రెండంకెల వృద్ధిని సాధించాయి. 2024 ఆగస్టుతో పోల్చితే 13.82 అధికంగా వసూలయ్యాయి.2025 ఆగస్టులో ఐజీఎస్టీ సెటిల్మెంట్ ద్వారా రాష్ట్రానికి రూ.1,613 కోట్లు వచ్చాయి. ఇది 2024 ఇదే నెల కంటే 3.76, 2023 8.93 అధికం. ఇక 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రాష్ట్రానికి 5.21,164 5-20255 కాలంలో రూ.22,352 కోట్లు లభించాయి.ఏపీ జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో,ఆర్థిక వ్యవస్థ బలోపేతం!వృత్తిపన్ను, ఇంధన రంగంలో భారీగా పెరిగింది. జీఎస్టీతో పాటు వృత్తిపన్ను, ఇంధన రంగంలో కూడా గణనీయమైన వృద్ధి కనిపించింది. ఇంధన రంగంలో 2024 ఆగస్టుతో పోలిస్తే ఈ ఆగస్టులో 9.07 పెరుగుదల చోటుచేసుకుని రూ.1,389 కోట్లు లభించాయి. వృత్తిపన్ను వసూళ్లలో అయితే అసాధారణ వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 52.81 ఆగస్టుతో పోల్చితే 2025 ఆగస్టులో 42.3 అధికంగా వసూలైంది. పెరుగుదల సాధించగా, 2024-2017 నుంచి ఏటా ఆగస్టులో వస్తు సేవల పన్ను వసూళ్ల తీరును గమనిస్తే,2017లో స్థూల జీఎస్టీ రూ.1,899 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,050 కోట్లు.2018లో స్థూల జీఎస్టీ రూ.1,891 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,368 కోట్లు.2019లో స్థూల జీఎస్టీ రూ.2,115 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,481 కోట్లు.2020లో స్థూల జీఎస్టీ రూ.1,955 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,503 కోట్లు.2021లో స్థూల జీఎస్టీ రూ.2,591 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,797 కోట్లు.20225,0245 నికర జీఎస్టీ రూ.2,616 కోట్లు.2025లో స్థూల జీఎస్టీ రూ.3,989 కోట్లు, నికర జీఎస్టీ >>2

## నాన్నపై ఒత్తిడి తెచ్చి నన్ను సస్పెండ్ చేయించారు

>>దెబ్బతీసి పార్టీని చేజిక్కించుకునే కుట్రరామన్నా.. హరీష్, సంతోష్ మీతో ఉన్నట్టు కనిపించవచ్చు కానీ.. మీ గురించి, తెలంగాణ గురించి ఆలోచించే వ్యక్తులు కాదు అన్నారు కవిత. వాళ్లను పక్కనపెడితేనే పార్టీ బతుకుతుంది. నాన్న పేరు నిలబడుతుంది అంటూ బాంబు పేల్చారు కవిత. ప్రాణం పోయినా కేసీఆర్, కేటీఆర్ లకు హాని చేయనని అన్నారు.అన్నయ్య అంటూనే సూటి ప్రశ్నలు అన్నయ్య నాకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందని చెప్పాను. చెప్పి చాలా రోజులైనా వర్కింగ్ ప్రెసిడెంట్ స్పందించరా? బంధుత్వం పక్కన పెట్టండి.మహిళా ఎమ్మెల్సీ బాధపడితే అడగరా అన్నా?అంటూ కేటీఆర్ను ప్రశ్నించారు కవిత. కూరలో ఉప్పు,చెప్పులో రాయి వంటి వాడు సంతోష్ అని తీవ్రవ్యాఖ్యలు చేశారు కవిత. రేవంత్ రెడ్డి ఏనాడు హరీశ్ రావును విమర్శించడని, కేవలం కేసీఆర్, కేటీఆర్ లనే విమర్శిస్తారని అన్నారు కవిత.

## భద్రాద్రిలో గిరిజనులకు శుభవార్త

>> ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టా బెండాలపాడు గ్రామంలో ప్రారంభించింది.చంద్రుగొండ మండలానికి 968 ఇళ్లు మంజూరు కాగా,ఒక్క బెండాలపాడుకు 310 ఇళ్లు కేటాయించబడ్డాయి.వీటిలో 58 ఇళ్ల స్లాబులు పూర్తయ్యాయి,86 ఇళ్లు పైకప్పు దశలో, 150 ఇళ్లు పునాది దశలో ఉన్నాయి.తక్కువ సమయంలో ఎక్కువ ఇళ్లు నిర్మాణం పూర్తిచేసిన గ్రామంగా బెండాలపాడు ఒక మైలురాయిగా నిలిచింది.చారిత్రక ఘట్టం: మంత్రి పొంగులేటి ఈ పర్యటన ఏర్పాట్లను మంగళవారం సమీక్షించిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ–ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మారుమూల గిరిజన గ్రామానికి రావడం చారిత్రక ఘట్టం. ఇది ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.లబ్ధిదారుల ఎంపిక నుంచి నిధుల విడుదల వరకు పూర్తి పారదర్శకత పాటిస్తున్నాం. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.మహబూబ్‌నగర్‌లో సీఎం పర్యటనభద్రాద్రి పర్యటనకు ముందు ముఖ్యమంత్రి మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అక్కడ మూసాపేట మండలంలోని కార్నింగ్ టెక్నాలజీస్ యూనిట్ను ప్రారంభించి,పార్టీ ప్రధాన కార్యకర్తలతో సమావేశమవుతారు.ఉదయం 11 గంటలకు బేగంపేట నుంచి బయలుదేరి,ఆ కార్యక్రమం ముగించుకుని భద్రాద్రి పర్యటనకు చేరుకుంటారు.

## జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రప్రదేశ్ నూతన రికార్డ్

>> రూ.2,977 కోట్లు.మొత్తంగా చూస్తే, 2017 నుంచి 2025 వరకు ఆంధ్రప్రదేశ్ వస్తు సేవల పన్ను వసూళ్లు నిరంతర వృద్ధి దిశగా సాగాయి.జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రప్రదేశ్ నూతన రికార్డ్ మధ్యలో కొన్ని సంవత్సరాల్లో స్వల్ప తగ్గుదల కనిపించినా, 2025లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించింది. జీఎస్టీతో పాటు వృత్తి పన్ను, ఇంధన రంగం కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

## కెన్యా విదేశాంగ మంత్రిని కలిసిన రాజమౌళి

>> బాహుబలి,ఆర్ఆర్ఆర్‌లాంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ల తర్వాత మహేష్‌తో చేస్తున్న ఈ ప్రాజెక్టుపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.ఇక ఈ చిత్రానికి సంబంధించి తాజాగా ఒక కీలకమైన సమాచారం బయటకు వచ్చింది.అది కూడా ఎవరో కాదు, కెన్యా విదేశాంగ శాఖ మంత్రి ముసాలియా ముదావడి స్వయంగా వెల్లడించారు. ఆయన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సినీ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. రాజమౌళి, ఆయన కుమారుడు కార్తికేయతో పాటు ఇతర ప్రతినిధులతో సమావేశమైన ఫొటోలు ఆయన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు.ఈ సందర్భంగా కీలక విషయాన్ని ప్రకటించారు.కెన్యా షెడ్యూల్ పూర్తయింది.29 చిత్ర బృందం కెన్యాలో షూటింగ్ షెడ్యూల్ జరిపిందని,ఆ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయిందని మంత్రి ముదావడి తెలిపారు. గత రెండు వారాలుగా కెన్యా వేదికగా నిలిచిన ఈ భారీ చిత్ర బృందం ఇప్పుడు భారత్‌కు తిరుగు ప్రయాణం అయినట్లు ఆయన స్పష్టంచేశారు. ఈ సందర్భంగా రాజమౌళి ప్రతిభపై ప్రశంసల వర్షం కురిపించారు.ఆసియాలోనే అతిపెద్ద చిత్ర నిర్మాణ సంస్థ తమ దేశంలో షూటింగ్ జరుపుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.సినిమాకు సంబంధించిన ఆసక్తికర వివరాలను కూడా మంత్రి పంచుకున్నారు.తూర్పు ఆఫ్రికాలోని పలు దేశాల్లో లొకేషన్ల కోసం వెతికిన తర్వాత, రాజమౌళి బృందం కెన్యాను ప్రధాన షూటింగ్ ప్రదేశంగా ఎంచుకుందని ఆయన తెలిపారు. సినిమాలోని ఆఫ్రికా సన్నివేశాల్లో దాదాపు 95 శాతం చిత్రీకరణ తమ దేశంలోనే జరిగిందని స్పష్టం చేశారు.మసాయ్ మారా, నైవాషా, సంబురు, అంబోసెలీ వంటి సుందరమైన ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు వివరించారు.

## నేడు నారా లోకేశ్ తో వంగవీటి రాధా భేటీ

>> ఎమ్మెల్సీ పదవి లేదా మరో కీలక నామినేటెడ్ పదవిని వారు ఆశించారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న తాజా సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ భేటీలో వంగవీటి రాధా రాజకీయ భవిష్యత్తుపై నారా లోకేశ్ నుంచి స్పష్టమైన హామీ లభించవచ్చని ఆయన వర్గీయులు భావిస్తున్నారు. రాధాకు ఎలాంటి పదవి ఇవ్వబోతున్నారు? ఈ సమావేశంలో ఏయే అంశాలు చర్చకు రానున్నాయి? అనే విషయాలు ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ భేటీ తర్వాత రాధా రాజకీయ ప్రస్థానంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## సీబీఐ అధికారికంగా దర్యాప్తు ప్రారంభం

>> రాష్ట్ర పోలీసులు విచారణజరిపి కొందరు నిందితులను అరెస్టు చేసినప్పటికీ,బాధితుల కుటుంబం దర్యాప్తుపై అసంతృప్తి వ్యక్తం చేసింది.సుప్రీంకోర్టు జోక్యంవామనరావు తండ్రి గట్టు కిషన్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో,కోర్టు గత ఆగస్టు 12న కేసును సీబీఐకి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. తాజాగా సీబీఐ అధికారికంగా కేసు స్వీకరించడంతో దర్యాప్తు మళ్లీ పునఃప్రారంభమైంది.

## మీ కుటుంబ గొడవల్లోకి నన్ను లాగొద్దు.. సీఎం రేవంత్

>> చేస్తూ,గతంలో ఎంతోమందిని రాజకీయంగా అణచివేసి, అక్రమంగా జైళ్లకు పంపినవాళ్లే ఇప్పుడు ఒకరినొకరు కొడుతున్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని పోరాడుతున్నారు. చేసిన పాపం వృథా కాదు, తప్పకుండా అనుభవించాల్సిందే" అని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతల మధ్య జరుగుతున్న విభేదాలు అవినీతి ద్వారా సంపాదించిన సొమ్ము పంచుకోవడంలో తలెత్తినవేనని ఆయన ఆరోపించారు.రాష్ట్ర రాజకీయాల్లో క్రమంగా బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతోందని రేవంత్ వ్యాఖ్యలు సూచించాయి. కేసీఆర్ కుటుంబం ఆధిపత్యం ఉన్న ఆ పార్టీలో ఇప్పుడు లోతైన విభేదాలు బయల్పడుతున్నాయని ఆయన సూచించారు.ప్రజల సేవకే రాజకీయాలు ఉండాలి. కానీ బీఆర్ఎస్‌లో అవినీతి,అక్రమాలే రాజ్యమేలుతున్నాయి.అందుకే ఆపార్టీ కూలిపోతోంది" అని సీఎం వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్ లో వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు



**హైదరాబాద్ ,సెప్టెంబర్ 03:**వినాయక పండుగ దేశవ్యాప్తంగా ఘనంగా జరిగింది. ఇక వినాయకుడిని మండపంలలో పెట్టి 11 రోజులు ప్రత్యేక పూజలు చేస్తారు. కొన్నిచోట్ల మూడో రోజు, ఐదో రోజూ, 9వ రోజూ కూడా వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. అయితే ట్యాంక్ బండ్ పై ప్రత్యేక శోభయాత్ర,వేడుకలతో వినాయకుడి నిమజ్జనానికి ఏర్పాటు జరుగుతున్నాయి.ఈనెల 6వ తేదీన జరగనున్న గణేశ్ మహా నిమజ్జన వేడుకల కోసం పోలీస్ శాఖ సర్వం సిద్ధం చేస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు.ఈ మేరకు 29వేలమంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఆయన తెలిపారు.విద్యుత్ తీగలు, చెట్లు తగలకుండా జాగ్రత్తలు నిమజ్జన ఊరేగింపు ప్రధాన మార్గమైన బాలాపూర్ రూట్ ను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు. ఊరేగింపు వాహనాలకు చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించినట్లు సీవీ ఆనంద్ తెలిపారు.ఇందుకోసం నగరంలో 20వేలమంది పోలీసులతో పాటు, ఇతర జిల్లాల నుంచి 9వేల మంది సిబ్బందిన రప్పిస్తున్నట్లు సీపీ ఆనంద్ చెప్పారు. వీరికి అదనంగా కేంద్ర బలగాలు కూడా సహకరిస్తాయని చెప్పారు.సెప్టెంబర్ 6న మిలాద్ ఉన్ నబి ఊరేగింపు, 14న మరోర్యాలీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన దృష్ట కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పహల్గాం దాడులతో మరింత కట్టుదిట్ట భద్రతలు పహల్గాం ఉగ్రదాడులతో భారత్‌పాక్ మధ్య ఆపరేషన్ సిందూర్ యుద్ధం జరిగింది. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తలు ఇంకా,కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా నిమజ్జనానికి తగిన భద్రత కల్పించాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది.ట్యాంక్ బండ్ పై నిమజ్జనాలు జరుగుతున్న సమయంలో ప్రభుత్వం,ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాటు చేయలేదని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. గత 45 ఏళ్లుగా,కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని గౌరవించి, యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని గణేశ్ ఉత్సవ సమితి డిమాండ్ చేస్తున్నది.

# భారత్ పై ట్రంప్ మరో దెబ్బ.. ఫార్మాపై డబుల్ టారిఫ్‌లు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్03:** భారత్ పై అమెరికా అధ్యక్షుడు అధిక మొత్తంలో టారిఫ్లను విధిస్తూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.ఇప్పటివరకు భారత్ పై 50శాతం సుంకాలను మాత్రమే అమలు చేశారు.కానీ ఇప్పుడు ఫార్మా దిగుమతులపై ఏకంగా 200 శాతం సుంకాలను విధించాలని డిసైడ్ అయ్యారు. ఇప్పటివరకు విధించిన సుంకాలు ఇండియాను అంత ఎఫెక్ట్ ఏమీ చేయలేదు.కానీ భారత్ ఫార్మా మెయిన్ గా అమెరికా మీదనేఆధారపడింది.దాదాపు జెనరిక్ మెడిసిన్స్‌తో సహా మొత్తం సరుకు అక్కడికే వెళుతుంది. ఇప్పుడు కనుక ఫార్మాపై ట్రంప్ 200 శాతం సుంకాలు అమలు చేశారంటే మాత్రం భారత్ కు దెబ్బమీద దెబ్బే అవుతుంది. ఈ విషయం ట్రంప్ యంత్రాంగానికి బాగా తెలుసు. అందుకే ఈ డబుల్ టారిఫ్ ప్రతిపాదనను తీసుకువచ్చింది. అయితే మళ్లీ కొత్త టారిఫ్లు అన్ని రకాల మెడిసిన్స్ మీద ఉండదని..కొన్నింటి మీద మాత్రమే విధిస్తారనే వాదన కూడా వినిపిస్తోంది.అమలు చేయడం సులభమేనా? ఫార్మా దిగుమతులపై 200 సుంకాల ప్రతిపాదన అయితే ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చింది. కానీ దాన్ని అమలు చేయడం అంత సులువేమీ కాదని నిపుణులు అంటున్నారు. ఇప్పటికిప్పుడు వవారు తయారు చేయడానికి పూనుకున్నా కనీసం మూడేళ్లు పడుతుంది.ఈలోపు భారత్ ఎగుమతులను ఆపేస్తే యూఎస్‌కు ఆ మందులు దొరక్క నానా కష్టాలు పడాల్సిందే.200 శాతం టారిఫ్‌ల వల్ల భారత్ కు ఎంత నష్టమో అమెరికాకు కూడా అంతే నష్టం. ఉత్పత్తి వ్యయం మన దేశంతో పోలిస్తే కనీసం 30 నుంచి 40శాతం పెరుగుతుంది.కంపెనీలు ఈ భారాన్ని, వినియోగదారులకే బదిలీ చేయాల్సి ఉంటుంది.దీంతో అమెరికాలో ఆరోగ్య బీమా ప్రీమియంలు పెరిగిపోతాయని చెబుతున్నారు. భారత్ నుంచి సరఫరా తగ్గిపోయి అమెరికాలో మందుల ధరలు ఎక్కువైపోతాయి. అది కూడా 40 నుంచి 56 శాతం వరకూ పెరుగుతాయి.వీటన్నిటిని బట్టి ఫార్మ దిగుమతులపై సుంకాలను పెంచరని నిపుణులు అంటున్నారు.

## ఒకే వేదికపై జిన్, కిమ్, పుతిన్.. ట్రంప్ ఉక్రోశం మామూలుగా లేదుగా



**బీజింగ్,సెప్టెంబర్03:**చైనాలో విక్టరీ డేపరేడ్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రాజధాని బీజింగ్ వేదికగా జరుగుతున్న వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సైనిక ప్రదర్శనను చైనా ఏర్పాటు చేసింది.ఆర్మీ బ్యాండ్ సంగీత ధ్వనుల మధ్య ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ బలగాలు కదం తొక్కుతున్నాయి. దక్షిణ సముద్ర తీరంలో నౌకాబలగాలు కవాతు చేపట్టాయి.వార్ ఎయిర్ క్రాఫ్ట్,యుద్ధ ట్యాంకులతో వందలాదిమంది సైనికులు తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు.సునిశితంగా పరిశీలిస్తున్న ట్రంప్ ఈ వేడుకలకు రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా చీఫ్ కిమ్ జోంగ్ ఉన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్తో కలిసి వేదికను పంచుకున్నారు. ఒకే వేదికపై ఆసీనులయ్యారు. భారత్ సహా అన్ని దేశాల చూపును తన వైపుకు తిప్పుకుంది చైనా. ప్రత్యేకించి అమెరికా.జిన్ పింగ్,పుతిన్,కిమ్ ఒకే వేదికపై కనిపించడాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేశారు.జిన్ పింగ్పై ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మూడు దేశాలు కలిసి అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నారని ట్రంప్ ఆరోపించారు. తాను ఎంత అధిక టారిఫ్లు విధించినా ప్రపంచదేశాలు తన మాటనే వినాలని,తమ దేశానికి లొంగి ఉండాలని భావన ట్రంప్ రోజురోజుకు పెరుగుతున్నది.అందుకే నిత్యం ఇతర దేశాల పై విమర్శలు గుప్పిస్తూ, వార్తల్లో నిలుస్తున్నారు.

## రష్యా నుంచి మరిన్ని ఎస్ - 400 క్షిపణుల డీల్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్03:**భారత రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ప్రపంచంలోనే అత్యంత అధునాతన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్400 ట్రయంఫ్ మరిన్ని యూనిట్లను కొనుగోలు చేసేందుకు రష్యాతో చర్చలు ప్రారంభించింది. రష్యా సైనికసాంకేతిక సహకార సమాఖ్య అధిపతి దిమిత్రి షుగేవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. భారత్ ఇప్పటికే ఎస్400 వ్యవస్థలను వినియోగిస్తోందని, అదనపు యూనిట్ల సరఫరా కోసం చర్చలు కొనసాగుతున్నాయని ఆయన రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ "టాస్‌కు తెలిపారు.గత ఒప్పందం మరియు చర్చల నేపథ్యం చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కోవడానికి 2018లో భారత్, రష్యాల మధ్య 5.5 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కింద ఐదు ఎస్400 యూనిట్లను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. చివరి రెండు యూనిట్లు 2026, 2027లో అందనున్నాయి. ఈ నేపథ్యంలో అదనపు వ్యవస్థల కోసం చర్చలు జరగడం గమనార్హం. ఇటీవలి మే నెలలో పాకిస్థాన్‌పై "ఆపరేషన్ సిందూర్థ్ సమయంలో ఎస్400 క్షిపణులను గాల్లోనే అడ్డుకుని నాశనం చేసి తన సామర్థ్యాన్ని రుజువు చేసింది.అమెరికా ఒత్తిళ్లపై రష్యా ప్రశంసలు ఆయుధ కొనుగోళ్ల విషయంలో అమెరికా ఒత్తిళ్లకు భారత్ తలొగ్గకపోవడాన్ని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ప్రశంసించారు. రష్యా నుంచి వనరుల కొనుగోలును ఆపాలని అగ్రరాజ్యం డిమాండ్ చేసినప్పటికీ, భారత్ స్వతంత్రంగా వ్యవహరించడాన్ని అభినందిస్తున్నామని ఆయన సెప్టెంబర్ 3న తెలిపారు. ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాల నుంచి ఆయుధాలు కొంటున్నప్పటికీ, రష్యా ఇప్పటికీ భారత్‌కు అతిపెద్ద ఆయుధ సరఫరాదారుగా కొనసాగుతోంది.రష్యాభారత్ ఆయుధ సహకారం స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం,2020-2024 మధ్య భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం రష్యా నుంచి వచ్చాయి. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్30 ఎంకేఐ యుద్ధ విమానాలు, టీ90 ట్యాంకులు, ఏకే203 రైఫిళ్ల వంటి కీలక ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా సహకరిస్తున్నాయి. ఈ చర్చలు భారత్ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని ఆశిస్తున్నారు.

## ట్రంప్ ప్రభుత్వానికి ఫెడరల్ కోర్టు షాక్




అమెరికాలో ట్రంప్ ప్రభుత్వానికి ఫెడరల్ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.దేశీయ సమస్యల పరిష్కారానికి సైన్యాన్ని మోహరించడం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది.కాంగ్రెస్ అనుమతి లేకుండా స్థానిక చట్టాల అమలుకు సైనిక బలగాలను వినియోగించడం 19వ శతాబ్దపు చట్టాన్ని ఉల్లంఘించడమేనని కోర్టు తేల్చి చెప్పింది.ఈ తీర్పు ట్రంప్ సర్కార్ వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ వచ్చింది.కోర్టు తీర్పు వివరాలు కాలిఫోర్నియా నార్తర్న్ డిస్ట్రిక్ట్ సీనియర్ జడ్జి చార్లెస్ బ్రేయర్ ఈ సంచలన తీర్పు ఇచ్చారు. ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ దాడులకు వ్యతిరేకంగా జూన్‌లో లాస్ ఏంజెలెస్‌లో జరిగిన నిరసనలను అణచివేయడానికి ట్రంప్ ప్రభుత్వం నేషనల్ గార్డ్ మరియు మెరైన్ దళాలను మోహరించింది. ఇదిపోసీ కమిటాటస్ యాక్ట్‌ను ఉల్లంఘించడమేనని జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు.లాస్ ఏంజెలెస్‌లో నిరసనలు జరిగినప్పటికీ, తిరుగుబాటు లేదని, స్థానిక పోలీసులు పరిస్థితిని అదుపు చేయలేని స్థితి లేదని ఆయన అభిప్రాయపడ్డారు. 300 మంది నేషనల్ గార్డ్ సిబ్బంది ఇప్పటికీ అక్కడే ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి.గవర్నర్ స్పందన ఈ తీర్పుపై కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ సంతోషం వ్యక్తం చేశారు. "కోర్టు ప్రజాస్వామ్యం మరియు రాజ్యాంగానికి మద్దతుగా నిలిచింది. ఏ అధ్యక్షుడూ రాజు కాదు, ట్రంప్ కూడా కాదు. తన వ్యక్తిగత పోలీస్ ఫోర్స్‌గా సైన్యాన్ని వాడుకోవాలన్న ట్రంప్ ప్రయత్నం చట్టవిరుద్ధం" అని ఆయన ప్రకటనలో తెలిపారు.ట్రంప్ ప్రభుత్వానికి ఫెడరల్ కోర్టు షాక్ వైట్‌హౌస్ వ్యతిరేకత మరియు అప్పీల్ ఈ తీర్పును వైట్‌హౌస్ తీవ్రంగా వ్యతిరేకించింది.అమెరికా నగరాలను హింస మరియు విధ్వంసం నుంచి కాపాడే కమాండర్‌ఇన్‌చీఫ్ అధికారాన్ని ఒక జడ్జి లాక్కోవాలని చూస్తున్నారు"అని వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరి అన్నా కెల్లీ విమర్శించారు. ఈ తీర్పుపై అమెరికా న్యాయ శాఖ ఫెడరల్ అప్పీల్ కోర్టును ఆశ్రయించి,స్టే విధించాలని కోరింది.ఈ తీర్పు ప్రస్తుతానికి కాలిఫోర్నియాకు మాత్రమే పరిమితమైనప్పటికీ, భవిష్యత్ కేసుల్లో ఇతర జడ్జిలకు ముఖ్య సూచనగా నిలుస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## సొంత తల్లిపై జగన్ సైకోయిజం - నారా లోకేష్ ట్వీట్



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి కుటుంబ సంబంధాలపై విమర్శలు వెల్లువెత్తాయి.టీడీపీ నాయకుడు, మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. తన తల్లి వైఎస్ విజయమ్మను జగన్ పట్టించుకోలేదని లోకేశ్ విమర్శించారు. నిన్న పులివెందులలోని వైఎస్సార్ ఘాట్ వద్ద జరిగిన సంఘటనను ప్రస్తావిస్తూ, జగన్ తన తల్లిని అవమానించారని పేర్కొన్నారు.ఈ ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి.జగన్ సైకోయిజం అంటూ నారా లోకేశ్ ట్వీట్ నారా లోకేశ్ తన విమర్శలకు బలం చేకూరుస్తూ, ఒక వీడియోను షేర్ చేశారు. ఆ వీడియోలో జగన్ తన తల్లి దగ్గరకు వచ్చినప్పటికీ,ఆమెతో మాట్లాడకుండా ఉన్నట్టుగా కనిపిస్తుంది. ఈ వీడియోను షేర్ చేస్తూ, లోకేశ్"సొంత తల్లిపై జగన్ సైకోయిజం" అంటూ ఒక ట్యాగ్‌లైన్‌ను ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సొంత తల్లిని గౌరవించని వ్యక్తి ప్రజలను ఎలా గౌరవిస్తారని లోకేశ్ పరోక్షంగా ప్రశ్నించారు.తల్లికి వందనం అంటున్న లోకేశ్‌కు, తల్లిని అవమానించిన జగన్‌కు మధ్య తేడా టీడీపీ అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా కూడా ఈ సంఘటనపై స్పందించింది.తల్లికి వందనం అంటున్న లోకేశ్‌కు, తల్లిని అవమానించిన జగన్‌కు మధ్య ఎంత తేడానో చూడండి" అని టీడీపీ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్ జగన్‌పై లోకేశ్ చేస్తున్న విమర్శలకు మద్దతుగా నిలిచింది. ఈ సంఘటన జగన్ వ్యక్తిత్వాన్ని, కుటుంబ సంబంధాలపై ఆయనకున్న వైఖరిని స్పష్టం చేస్తుందని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మాజీ సెక్రటరీ ప్రసాద్ రావు కన్నుమూత




**పుట్టపర్తిరూరల్,సెప్టెంబర్03:** శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన, మాజీ ఐఏఎస్ అధికారి జిఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు కన్నుమూశారు. సోమవారం సాయంత్రం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు.జిఎస్ ఆర్ సి వి ప్రసాద్‌రావు పూర్తి పేరు గుర్రం సీతారామచంద్ర వరప్రసాదరావు.ఈయన పశ్చిమ గోదావరి జిల్లా లోని మారుమూలగ్రామంలోజన్మించాడు.ప్రసాద్ రావు విద్యాభ్యాసం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో అభ్యసించాడు. మొట్ట మొద టిగా రంగరాయ మెడికల్ కాలేజీలో ఫార్మవిభాగ పుహెచ్డిగా పనిచేశారు. 1968 లో తిరుపతిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మా విభాగపు హెచ్డిగా పనిచేశారు.1979 నుండి 76 వరకు విశాఖపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఫార్మా డిపార్ట్మెంట్ హెచ్‌ఓడి గా పనిచేశారు.1976లో ఐఏఎస్ పూర్తి చేసి ఆముదాలవలస లోని షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందించారు.1980లో ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) డైరెక్టర్ గా పని చేశారు.సత్యసాయి సేవలో విశిష్టమైన జీవితంగడిపినజి.ఎస్.ఆర్.సి .వి.ప్రసాద్‌రావు కన్నుమూ! అనంతరం ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ చీఫ్ సెక్రటరీగా విశిష్ట సేవలు అందించారు.1984లో ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోలర్‌గా ఏడుసంవత్సరాల పాటు పనిచేశా రు.వివిధ ప్రభుత్వ శాఖలలో విశిష్ట సేవలు అందించి 1999లో పదవి విరమణ పొందారు. మొట్టమొదటిగా పుట్టపర్తికి జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు సతీమణి సత్యసాయిబాబా భక్తురాలు కావడంతో1968లో మొట్టమొదటిసా రిగా సత్యసాయి బాబా దర్శనార్థం పుట్టపర్తికి వచ్చారు.1976లో తన ఇంటిలో సత్య సాయి బాబానామ సంకీర్తన కార్యక్రమంనిర్వహించారు. ఈకార్యక్రమంలో సత్యసాయి చిత్రపటంలో జరిగిన అద్భుతమైన లీలను ప్రత్యక్షంగా దర్శించడంతో సత్య సాయి ని దైవ స్వరూపంగా భావించి అప్పటినుండి సత్యసాయి దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసేవారు.ఉద్యోగ పదవీ విరమణ అనంతరం సత్యసాయి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.2009నుండి2011 వరకు సత్యసా యి మెడికల్ ట్రస్ట్ సెక్రటరీగా సేవలందించారు. 2011 నుండి 2022 వరకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా 11 సంవత్సరాల పాటు నిస్వార్థమైన సేవలను అందించారు. 2022 అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతి నిలయంలో దైవచింతనాలతో కొనసాగిస్తూ, 1 సెప్టెంబర్ 2025నకన్నుమూశారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చీఫ్‌సెక్రటరీగా,డ్రగ్‌కంట్రోలర్‌గా పనిచేశారు. పదవీ విరమణ తర్వాత శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా 11 సంవత్సరాలు సేవలు అందించారు.



# గజవాహనంపై అలరించిన శివపుత్రుడు



**హైదరాబాద్, సెప్టెంబర్03:**కాణిపాకం:కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం రాత్రిసిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు గజవాహనంపైఅధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో గతనెల 27నుండి జరుగుతున్న బ్రహ్మోత్స వాలనవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఈ గజవాహనసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ప్రత్యేక పూజలు మరియు అలంకరణ ఉభయదారులు ఉదయం వరుస ఉభయాన్ని తీసుకువచ్చి, ఆలయ అర్చక స్వాములు స్వామివారి మూలవిరాట్కు ప్రత్యేక పంచామృతా భిషేకాలు నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి, ప్రత్యేక పూజలతో ధూప, దీప, నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ పూజలు జరిపి, సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించిన గజవాహనంపై అధిరోహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు మరియు భక్తుల సందడి మంగళవాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనల నడుమ గణనాధుడు గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరిండెంట్లు కోదండ పాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజి నాయుడు, చిట్టిబాబు, ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ఏఐ వినియోగంపై దృష్టి



**విజయవాడ, సెప్టెంబర్03:**ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ప్రమాదాలను శాశ్వతంగా నిరోధించే లక్ష్యంతో ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సెప్టెంబర్2, 2025న సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రమాదాల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల కారణాలు మరియు నివారణ చర్యలు మానవ తప్పిదాలు మరియు నిర్వహణ లోపాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు కఠినచర్యలు చేపట్టాలని, నష్టపరిహారం చెల్లించడం కంటే ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యమని గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ రక్షణను కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతగా భావిస్తుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆర్టిఫీషియల్ఇంటెలిజెన్స్ (ఏఐ)వినియోగంవిద్యుత్ ప్రమాదాల నివారణకు ఆధునిక సాంకేతికతను వినియోగించాలని, ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఏఐ ద్వారా విద్యుత్ లైన్ల నిర్వహణలో లోపాలను ముందుగా గుర్తించి, ప్రమాదాలను తగ్గించే కసరత్తు చేయాలని ఆదేశించారు. ప్రతి త్రైమాసికానికి ఒకసారి ప్రమాద నివారణ చర్యలపై డిస్కంలకు సమగ్రని వేదిక సమర్పించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించడం విద్యుత్శాఖ టోల్ఫ్రీ నంబర్ 1912ను విస్తృతంగాప్రచారంచేయాలని, సోషల్మీడియా, మీడియా వేదికల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని మంత్రి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు విద్యుత్ప్రమాద నివారణపైప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భవిష్యత్ తరాలకుకూడా ఈఅవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నిరోధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

# తెలుగు భాషా నిలయానికి 10 లక్షల గ్రాంటు డా. రియాజ్

**హైదరాబాద్, సెప్టెంబర్03:**తెలుగు భాషా అభివృద్ధికి125 ఏళ్లుగా విశేషకృషి చేస్తున్న శ్రీకృష్ణ దేవరాయ తెలుగుభాషానిలయంకు రాష్ట్ర ప్రభుత్వం 10లక్షల రూపాయల గ్రాంట్ను మంజూరు చేసింది. ఈవిషయాన్ని తెలంగాణ రాష్ట్రగ్రంథాలయ పరిషత్తు అధ్యక్షుడు డా. రియాజ్ వెల్లడించారు. భాషానిలయానికి నిధులు చేరే వరకు స్వయంగా పర్యవేక్షిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రంథాలయాల్లో ఖాళీల భర్తీకి చర్యలు గత దశాబ్దంగా రాష్ట్రంలోని పలు గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్ 1, 2, 3 గ్రంథపాలకుల పోస్టుల భర్తీ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు డా. రియాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డా. కె. వి. రమణాచారి అధ్యక్షతన 125వ స్థాపన దినోత్స వ ర్యక్రమాలు జరిగాయి. గ్రంథాలయాలను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించిన ఆయన, ప్రభుత్వాలు వాటిని విస్మరించరాదని సూచించారు. సదస్సు లు, సత్కారాలతోవైభవంగా వేడుకలు పౌరగ్రంథాలయాలు–నాడు, నేడు"అనే అంశంపై సదస్సు లు నిర్వహించబడ్డాయి. ముగింపు సభలో హైదరాబాద్ బుక్ ట్రస్ట్ అధినేత్రి గీతా రామస్వామికు రావిచెట్టు లక్ష్మీనర్స మ్మ స్మారక పురస్కారం అందజేశారు.

# శిల్పా శిరోద్కర్ నటనకు అవార్డులు ఖాయం




**కాన్బెర్రా, సెప్టెంబర్02:**యంగ్ హీరో సుధీర్ బాబు మరియు బాలీవుడ్ నటి సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న జటాధర సినిమాపై సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ తోనే మంచి హైప్ క్రియేట్ చేసిన ఈ చిత్రం తాజాగా మరో ఆసక్తికరమైన అప్డేట్తో అభిమానులను ఆకట్టుకుంది. ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్న సీనియర్ నటి శిల్పా శిరోద్కర్ నటనపై చిత్ర సమర్పకురాలు ప్రేరణ అరోరా విశేషనమ్మకం వ్యక్తంచేశారు. ఆమె మాట్లాడుతూ, జటాధరలో శిల్పా పోషించిన శోభ పాత్రకు అవార్డులు రావడంఖాయం. అది ఎంతో శక్తివంతమైన, భావోద్వేగాలతో నిండిన పాత్ర. ఆమె తన అద్భుతమైన నటనతో దానికి పూర్తి న్యాయం చేశారు. ప్రేక్షకులు ఆమె నటన చూసి ఆశ్చర్యపోతారు" అని చెప్పింది. శిల్పా శిరోద్కర్ నటనకు అవార్డులు ఖాయం శిల్పా శిరోద్కర్ నటనకు అవార్డులు ఖాయం శిల్పా గత వైభవం గుర్తు శిల్పా శిరోద్కర్ ఇప్పటికే ఖుదా గవా, మృత్యుదండ వంటి సినిమాల్లో తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు జటాధరలో ఆమె పోషిస్తున్న పాత్ర ఆ స్థాయికి మించి ఉండబో తుందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తుండగా, సుధీర్ బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు. యాక్షన్, సస్పెన్స్, మిస్టరీ అంశాలతో నిండిన ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వాలని టీమ్ లక్ష్యంగా పెట్టుకుంది. భారీ తారాగణం ఆకర్షణ జటాధరలో సుధీర్ బాబు, సోనాక్షిసిన్హాతో పాటు ఇందిరా కృష్ణ, రవి ప్రకాశ్, దివ్య ఖోస్లా, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్, రోహిత్ పాఠక్వంటి ప్రముఖులు కూడాకీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ తారాగణం కూడా సినిమా పై ఉన్నఅంచనాలను మరింతపెంచుతోంది. సస్పెన్స్ ఫుల్ ట్రైలర్, ఇంటెన్స్ పోస్టర్లు ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ సృష్టించాయి. ఇప్పుడు శిల్పా శిరోద్కర్ నటనపై వచ్చిన పాజిటివ్ టాక్తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా విడుదల కోసం సినీప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా, సుధీర్ బాబు–సోనాక్షి సిన్హా కాంబినేషన్, శిల్పా శిరోద్కర్ పవర్ఫుల్ రోల్, సస్పెన్స్ థ్రిల్లింగ్ కథన–ఈ అన్ని అంశాలు కలిసిపోవడంతో జటాధర తెలుగు సినీ ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

# కిష్కింధపురి ట్రైలర్ చూసారా!




**టాలీవుడ్, సెప్టెంబర్03:** యంగ్హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్, సౌందర్యభరిత నటనతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న అనుపమ పరమేశ్వరన్ ప్రధానపాత్రల్లో నటించిన హారర్థ్రిల్లర్ కిష్కింధపురి విడుదలకు సిద్ధమవుతోంది. వినూత్నమైన టైటిల్తోనే ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించిన ఈచిత్రం తాజాగా ట్రైలర్ విడుదలతో మరింత హైప్ సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ట్రైలర్ తాజాగా విడుదలైన కిష్కింధపురి మూవీ ట్రైలర్లో ఉత్కంఠ, భయం, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సమపాళ్లలో ఉండటంతో ప్రేక్షకులు మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. భయానక వాతావరణం, మిస్టీరియస్ లొకేషన్స్, టెన్షన్ క్రియేట్ చేసే సన్నివేశాలు ట్రైలర్లో ప్రధాన హైలైట్గా నిలిచాయి. ముఖ్యంగాచివరి నిమిషాల్లో అనుపమ పరమేశ్వరన్ కనిపించిన హారర్లుక్, ఆమె డైలాగ్ డెలివరీ సినిమాపై భారీ అంచనాలనపెంచాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన పవర్ఫుల్ యాక్షన్, ఎమోషనల్ నటనతో మరోసారి అభిమానులను ఆకట్టుకోనున్నాడని ఈట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది.

# ప్రియుడి మోజులో భర్తను, కూతురిని హతమార్చిన మహిళ

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలం వడితల గ్రామం ఒక భయంకర ఘటనకు కేంద్రబిందువైంది. మానవత్వాన్ని సైతం మరచిపోయి, ప్రియుడి మోజులో పడి ఓ మహిళ తన భర్తను, 22 ఏళ్ల కూతురిని కిరాతకంగా హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో గ్రామం అంతటా భయం, ఆగ్రహం వ్యాపించింది. కవిత అనే ఈ మహిళ భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడు. భర్త వ్యాధిగ్రస్తుడై మంచానికే పరిమితమవుతున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో ఆమె వివాహేతర సంబంధం పెట్టుకుంది. పూర్తి వివరాలుఈ సంబంధం బయటపడిపోతుందనే భయంతోనే ఆమె దారుణ చర్యలకు పాల్పడింది. మొదటగా జూన్ 25న భర్తను ప్రియుడి సహకారంతో కవితను చంపేసింది. భర్త సహజ కారణాలతో మరణించినట్టుగా గ్రామస్థులను నమ్మించి అంత్యక్రియలు కూడా పూర్తి చేసింది. ఈ విషయాన్ని ఎవరికీ తెలియనీయకుండా చాకచక్యంగా ముసుగేసింది. వివాహేతర సంబంధం బయటపడుతుందని భావించిన కవిత మరోసారి పాశవికంగా వ్యవహరించింది. ప్రియుడితో కలిసి వర్షిణిని కడతేర్చింది. ఆ తర్వాత ఆమె మృతదేహాన్ని భూపాలపల్లి–కాటారం హైవే పక్కన అడవిలో పడేసి, చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లింది. అక్కడే ఆమె ఆధార్ కార్డు ఉంచి, ఇది క్షుద్రపూజలో భాగమని అందరినీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే పోలీసులు కేసును లోతుగా పరిశీలించగా, కవితపై అనుమానం పెరిగింది. పోలీసులు అదుపులోకిదర్యాప్తు క్రమంలోకవితను కఠినంగా ప్రశ్నించగా, ఆమె అసలు నిజం బయటపెట్టింది. రెండు నెలల క్రితం భర్తను హత్య చేయడం, తాజాగా కూతురిని చంపడం, మరో వ్యక్తిని కూడా హత్య చేయడానికి ప్లాన్ వేయడం అన్నింటినీ ఆమె ఒప్పుకుంది. ఈ విషయాలు తెలిసిన గ్రామస్థులు షాక్కు గురైపోయారు. ప్రియుడితో కలిసి ఇలా క్రూరంగా కుటుంబాన్ని నాశనం చేసిన కవితను, ఆమె ప్రియుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరినీ అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ సంఘటనతో వడితల గ్రామంలో కన్నీటి వాతావరణం నెలకొంది. కూతురిని కాపాడాల్సిన తల్లే కత్తి పట్టి నరబలి ఇచ్చినట్టుగా హత్య చేయడంతో, ప్రజలు ఆమెను "కసాయి తల్లి"గా అభివర్ణిస్తున్నారు.

# వరకట్న వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య



**బెంగళూరు, సెప్టెంబర్03:**కర్ణాటక రాష్ట్రరాజధాని బెంగళూరులో ఒకవిషాదకర సంఘటన వెలుగు చూసింది. వరకట్న వేధింపులను తట్టుకోలేక పూజశ్రీ అనే 28 ఏళ్ల గృహిణి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపగా, మరోసారి వరకట్న సమస్య ఎంత పెద్ద సామాజిక శాపంగా మారిందో బయటపెట్టింది. మృతురాలు పూజశ్రీకు మూడు సంవత్స రాల క్రితం నందీప్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. ఆ వివాహం కొన్నాళ్ల పాటు సుఖసమృద్ధిగా సాగింది. భర్త–భార్య మధ్య ఎలాంటి గొడవలు లేకుండా కుటుంబం సంతోషంగా గడిచింది. వీరిద్దరికీ ఒక చిన్నారైన కుమార్తె కూడా పుట్టింది. ఈ చిన్నారి పుట్టడం ఇరువురు కుటుంబాల్లోనూ ఆనందాన్ని నింపింది అదనపు వరకట్నం కోసం వేధింపులు కానీ ఇటీవల కాలంలో భర్త అదనపు కట్నం కోసం ఆమెను వేధిస్తున్నట్టు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే నందీప్కు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని తెలిసిన తర్వాత నుంచే ఇంట్లో వరకట్న వేధింపులు ఎక్కువయ్యాయని వారు చెప్పుకొచ్చారు. అదనపు కట్నం డిమాండ్ చేయడమే కాకుండా సందీప్ రోజూ భార్యతో గొడవలు పడేవాడని ఆరోపించారు. ఈ వేధింపులు భరించలేకనే పూజశ్రీ ఆత్మహత్యకు పాల్పడిందని వారు పేర్కొన్నారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# తొక్కిసలాటపై స్పందించిన కోహ్లీ





**న్యూఢిల్లీ, సెప్టెంబర్03:**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ఈ సీజన్లో ఐపీఎల్ టైటిల్ గెలిచి, ఫ్రాంచైజీ చరిత్రలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కలను నిజం చేసింది. అభిమానుల కోసం, ఆటగాళ్ల కోసం, మేనేజ్మెంట్ కోసం ఇది ఎంతో విశేషమైన ఘట్టం. కానీ ఆ ఆనందోత్స వం దుర్ఘటనగా మారడం అందరినీ తీవ్రంగా కలచివేసింది. జూన్ 4న విజయోత్స వాల సందర్భంగా తొక్కిసలాట ఘటన చోటుచేసుకోవడంతో పలువురు అభిమానులు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు గాయపడటం జరిగింది. ఈ సంఘటనపై ఇప్పటి వరకు మౌనం పాటించిన ఆర్సీబీ స్టార్ ఆటగాడు, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తొలిసారిగా స్పందించాడు. తన అధికారిక ప్రకటనలో విరాట్ కోహ్లీ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. "జూన్ 4న జరిగిన సంఘటన మా జీవితాల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ చరిత్రలో గొప్పగా నిలవాల్సి న రోజు విషాదకరంగా మారింది. మా అభిమానుల ఆనందం కోసం జరిపిన వేడుక ఇలాంటి బాధను మిగిల్చుతుందని ఊహించలేదు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, నా హృదయపూర్వక సానుభూతి. గాయపడిన అభిమానులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని కోహ్లీ తన ప్రకటనలో పేర్కొన్నాడు. కొత్త కార్యక్రమాన్నిఈ ఏడాది ఆర్సీబీ తమ తొలి ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన సందర్భంగా బెంగళూరులో ఏర్పాటు చేసిన విజయోత్స వ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన ఆర్సీబీ యాజమాన్యం, మృతుల కుటుంబాలకు అండగా నిలిచింది. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించింది. అంతేకాకుండా, ఆర్సీబీ కేర్స్ పేరుతో ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా తమ అభిమానులకు మద్దతుగా నిలుస్తామని, వారికి సాధికారత కల్పిస్తామని హామీ ఇచ్చింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఐపీఎల్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్సీఏ)తో కలిసి పటిష్ఠమైన జన నియంత్రణ ప్రమాణాలను రూపొందిస్తామని తెలిపింది. మరోవైపు, ఈ తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ జాన్ మైఖేల్ డికున్హా కమిషన్ తన నివేదికను సమర్పించింది. చిన్నస్వామి స్టేడియం నిర్మాణం, దాని డిజైన్భారీ జనసమూహాలను నిర్వహించడానికి ఏమాత్రం సురక్షితం కాదని, అనువుగా లేదని కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈనివేదిక తీవ్ర పరిణామాలకు దారితీసింది. కమిషన్ నివేదిక ఆధారంగా 2025లో జరగనున్న ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ వేదికల జాబితా నుంచి బెంగళూరును తొలగించారు. ఆ స్థానంలో నవీ ముంబైకి మ్యాచ్లను కేటాయిస్తున్నట్లు ఐసీసీ సవరించిన షెడ్యూల్లో ప్రకటించింది.

# శ్రీశాంత్ ఇన్సూరెన్స్ వివాదం..సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాజస్థాన్ రాయల్స్





**న్యూఢిల్లీ, సెప్టెంబర్03:**ఇండియన్ ప్రీమియర్లీగ్ (ఐపీఎల్)లో ఆడిన క్రికెటర్ శ్రీశాంత్కు సంబంధించి ఒక పాత కేసు మరోసారి చర్చకు వచ్చింది. 2012లో జరిగిన ఒక ఘటనలో శ్రీశాంత్కు గాయం కావడంతో రాజస్థాన్ రాయల్స్ మేనేజ్మెంట్ వారి తరఫున ఇన్సూరెన్స్ కంపెనీ వద్ద క్లెయిమ్ దాఖలు చేసింది. అయితే, ఆ క్లెయిమ్ను యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించకపోవడంతో ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఈ కేసు ఇప్పుడు సుప్రీంకోర్టు విచారణకు రావడంతో మళ్లీ హాట్ టాపిక్గా మారింది. 2012లో రాజస్థాన్ రాయల్స్ జట్టు తరఫున ఆడిన శ్రీశాంత్.. ప్రాక్టీస్ మ్యాచ్లో మోకాలికి గాయం కావడంతో ఆసీజన్కు దూరమయ్యారు. దీంతో ఫ్రాంచైజీ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి రూ. 82.80 లక్షల క్లెయిమ్ కోరింది. అయితే యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఈ క్లెయిమ్ ను తిరస్కరించింది. వారి వాదన ప్రకారం. శ్రీశాంత్కు 2011 నుంచే కాలి వేలికి గాయం ఉంది. ఈ విషయాన్ని వారు ఇన్సూరెన్స్ పాలసీ తీసుకునే సమయంలో వెల్లడించలేదు. గాయం, క్లెయిమ్ వెనుక కథ ఆ పాత గాయం వల్లే శ్రీశాంత్ 2012లో ఆడలేకపోయాడని ఇన్సూరెన్స్ కంపెనీ వాదిస్తోంది. దీనికి భిన్నంగా.. రాజస్థాన్ రాయల్స్ మాత్రం కాలి వేలి గాయం ఒక సమస్య కాదని.. ఆ గాయంతో కూడా శ్రీశాంత్ ఆడాడని వాదించిది. 2012లో మోకాలికి అయిన కొత్త గాయం వల్లే అతను ఆడలేకపోయాడని, కాబట్టి ఇన్సూరెన్స్ క్లెయిమ్ తమకు చెందాలని తెలిపింది. గతంలో ఈ కేసు నేషనల్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెసల్ కమిషన్లో రాజస్థాన్ రాయల్స్కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీనితో ఇన్సూరెన్స్ కంపెనీ ఆ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ఈ కేసును విచారించారు. ఈ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది ఈ సందర్భంగా వారు కాలి వేలి గాయం గురించి ఇన్సూరెన్స్ కంపెనీకి ముందుగానే తెలియజేశారా లేదా అని ప్రశ్నించారు. ఒకవేళ ఆ విషయం తెలిసి ఉంటే. కంపెనీ అతనికి ఇన్సూరెన్స్ ఇచ్చి ఉండకపోవచ్చు లేదా అధిక ప్రీమియం వసూలు చేసి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత, శ్రీశాంత్ ఫిట్నెస్ సర్టిఫికేట్ సహా ఇతర పత్రాలను సమర్పించాలని ఇన్సూరెన్స్ కంపెనీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ పత్రాలు సమర్పించిన తర్వాత ఈ కేసు విచారణను తిరిగి ప్రారంభిస్తారు.

# కోహ్లీతో నా బంధం దెబ్బతిన్నందుకు బాధపడుతున్న : రాబిన్ ఊతప్ప






**హైదరాబాద్, సెప్టెంబర్03:**టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రాబిన్ ఊతప్ప క్రికెట్ కెరీర్ ముగిసిన తర్వాత కూడా తరచూ తన అనుభవాలను, ఆవిష్కరణలను అభిమానులతో పంచుకుంటూ ఉంటాడు. ఇటీవల తన యూట్యూబ్ చానల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా 2019 వన్డే ప్రపంచకప్ (2019) సందర్భంగా చోటుచేసుకున్న ఒక అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ, ఆ సంఘటన తన వ్యక్తిగత సంబంధాలపై చూపిన ప్రభావాన్ని బహిరంగంగా అంగీకరించాడు. 2019లో ఇంగ్లాండ్లో జరిగిన ప్రపంచకప్లో అంబటి రాయుడు ఎంపిక కాని విషయం అప్పట్లో పెద్ద వివాదాన్నే సృష్టించింది. టాప్ ఆర్డర్లో అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తూ వచ్చిన రాయుడిని ఒక్కసారిగా పక్కన పెట్టి, విజయ్ శంకర్కు ప్రాధాన్యత ఇవ్వడం అప్పటి జట్టు ఎంపికలో ప్రధాన చర్చాంశమైంది. ఈ నిర్ణయంపై అప్పట్లో ఊతప్ప బహిరంగంగానే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఊతప్ప ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు ఆ ఇంటర్వ్యూలో విరాట్ కోహ్లీ కెప్టెన్సీ ని పరోక్షంగా విమర్శిస్తూ రాయుడు లాంటి ప్లేయర్ను వదిలేయడం సరికాదని వ్యాఖ్యానించాడు. 2019లో తాను ఇచ్చిన ఒక ఇంటర్వ్యూను గుర్తుచేసుకుంటూ ఊతప్ప ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఆ ఇంటర్వ్యూలో నేను చెప్పిన విషయాలు నిజమని నమ్మినప్పటికీ, వాటిని బహిరంగంగా మాట్లాడే ముందు విరాట్తో వ్యక్తిగతంగా చర్చించి ఉండాల్సి ంది. ఆ వ్యాఖ్యల తర్వాత కోహ్లీతో నా స్నేహంలో మార్పు వచ్చింది. ఈ విషయంపై తర్వాత అతనితో మాట్లాడినప్పుడు నా తప్పును అంగీకరించాను" అని ఊతప్ప వివరించాడు. అయితే, ఆ ఇంటర్వ్యూలో తాను విరాట్ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోలేదని ఊతప్ప స్పష్టం చేశాడు. "నేను నా అనుభవం గురించి చెప్పలేదు. ఒకరినొకరు గౌరవించుకోవాలనే సున్నితమైన విషయాన్ని నా అత్యంత సన్నిహితుడైన స్నేహితుడికి (అంబటి రాయుడు) అతని నాయకత్వంలో ఎదురైన అనుభవం గురించే మాట్లాడాను. అది కూడా అతని నాయకత్వాన్ని కాదు, నాయకత్వ శైలిని మాత్రమే ఉద్దేశించి అన్నాను. ప్రతి ఒక్కరికీ వారి సొంత నాయకత్వ శైలి, అభిప్రాయాలు ఉంటాయి. ఒకే క్రీడా రంగంలో ఉన్నప్పుడు ఒకరినొకరు గౌరవించుకోవాలనే సున్నితమైన విషయాన్ని నేనుఆ ఘటన ద్వారా నేర్చుకున్నాను"అని ఆయన చెప్పుకొచ్చాడు. కాగా, 2019ప్రపంచకప్ టోర్నమెంట్లో టీమిండియాలో నాలుగోస్థానం కోసం అంబటి రాయుడు ప్రధాన రేసులో ఉన్నాడు. అయితే, చివరి నిమిషంలో సెలెక్టర్లు అతని స్థానంలో ఆల్రౌండర్ విజయ్ శంకర్ను3డి ప్లేయర్ (మూడు రకాలుగా ఉపయోగపడతాడని) అంటూ ఎంపిక చేయడం అప్పట్లో పెద్ద వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే.

# టమాటాలను ఎలా తింటే ఎక్కువ మేలు

**ఆరోగ్యం, సెప్టెంబర్03:**టమాటాలను మనం మన రోజువారి ఆహారంలో భాగంగా వాడుతూనే ఉంటాం. టమాటాలను పలు రకాల కూరల్లో వేస్తుంటారు. ఇతర కూరగాయలతో కలిపి వండుతారు. టమాటాలను అన్ని రకాలుగా వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటారు. వృక్షశాస్త్రం ప్రకారం చెప్పాలంటే వాస్తవానికి టమాటా ఒక కూరగాయ కాదు, పండు. కానీ దీన్ని కూరగాయ గానే ఉపయోగిస్తున్నారు. టమాటాల్లో అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. టమాటాల్లో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. దీని వల్లే టమాటాలు చూడచక్కని ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ వల్ల మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ ప్రభావం తగ్గుతుంది. దీంతో కణాలకు జరిగేనష్టంని వారించబడుతుంది. టమాటాలను ఎలా తింటే ఎక్కువ మేలు టమాటాలను ఎలా తింటే ఎక్కువ మేలు ఎముకలను దృఢంగాలైకోపీన్ వల్ల పలు రకాల క్యాన్సర్లను రాకుండా అడ్డుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. లైకోపీన్తోపాటు టమాటాల్లో పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవన్నీ కలసి గుండె ఆరోగ్యం కోసం పనిచేస్తాయి. పొటాషియం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. లైకోపీన్ ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. టమాటాల్లో విటమిన్లు సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. టమాటాల్లో ఉండే విటమిన్ కె ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు తీవ్ర రక్త స్రావం జరగకుండా రక్షిస్తుంది. రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. చర్మం ఆరోగ్యం టమాటాల్లో ఉండే లైకోపీన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. సూర్యకాంతిలోనూ చర్మం కందిపోకుండా చూసుకోవచ్చు. ఇక టమాటాలను తినడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని చాలా మందికి తెలుసు. కానీ వీటిని రోజుకు ఎంత మోతాదులో తినాలి అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. టమాటాల్లో లైకోపీన్ అధికంగా ఉంటుందని, ఇది మనకు ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలుసు. అయితే లైకోపీన్ మనకు అధిక మోతాదులో లభించాలంటే టమాటాలను ఎల్లప్పుడూ ఉడికించే తినాలి. పచ్చిగా ఉండే టమాటాల్లో లైకోపీన్ తక్కువగా ఉంటుంది. కనుక లైకోపీన్ ఎక్కువగా కావాలనుకునే వారు టమాటాలను ఉడకబెట్టి తింటే మంచిది. టమాటాలను ఎలా తింటే ఎక్కువ మేలు. టమాటాలను ఎలా తింటే ఎక్కువ మేలు.. విటమిన్ సి టమాటాల్లో ఉండే లైకోపీన్ ఎక్కువగా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక టమాటాలను ఎప్పుడు తిన్నా కొవ్వు పదార్థాలతో తింటే మేలు జరుగుతుంది. ఆలివ్ ఆయిల్, అవకాడో, చేపలు, నెయ్యి, గింజలు, విత్తనాలు వంటి వాటితో కలిపి తింటే లైకోపీన్ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అయితే పచ్చి టమాటాలను తినడం వల్ల కూడా లాభాలు ఉన్నాయి. పచ్చి టమాటాలను తింటే విటమిన్ సి ని అధికంగా పొందవచ్చు. టమాటాలను ఉడికిస్తే విటమిన్ సి ని కోల్పోతాము. కానీ లైకోపీన్ ఎక్కువగా లభిస్తుంది. కనుక విటమిన్ సి కావాలంటే టమాటాలను పచ్చిగానే తినాలి. అదే లైకోపీన్ కావాలంటే ఉడకబెట్టి తినాలి. కొందరు రెండు రకాల టమాటాలను కలిపి తింటారు. దీంతో రెండు పోషకాలను ఒకేసారి పొందవచ్చు. టమాటాలను రోజుకు 2 లేదా 3 కు మించి తినకూడదు. కూరల్లో వేసినా, ఉడికించి లేదా పచ్చిగా తిన్నా 3 టమాటాలకు మించి తినకూడదు. ఇలా టమాటాలను తింటుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు. వంటకాలలో దాని రుచికరమైన రుచి మరియు సాధారణ ఉపయోగం కారణంగా కూరగాయగా పరిగణిస్తారు.